# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 06 | 07.09.2025 | ఆదివారం | పేజీలు : 02




ప్రజా సమస్యలు పరిష్కరించాలి

2లో..

# అవి అసత్య ఆరోపణలు

- పట్టించుకోవాల్సిన అవసరం లేదు
- మాజీ మంత్రి హరీష్ రావు

**పాలకుర్తి వాణి, బ్యూరో :** తనపై పార్టీపై కొందరు చేస్తున్న అసత్య ఆరోపణలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. నా 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానం తెలంగాణ ప్రజల ముందు తెరిచిన పుస్తకం లాంటిదన్నారు. గత కొంతకాలంగా మా పార్టీ పైన నా పైన కొన్ని రాజకీయ పార్టీలు చేస్తున్నటువంటి వ్యాఖ్యలనే కవిత కూడా చేస్తుందన్నారు. వ్యాఖ్యలు ఎందుకు చేశారు అనేది? వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. కెసిఆర్ నాయకత్వంలో తిరిగి బీఆర్ఎస్ పార్టీని అధికారంలో తెచ్చుకొని ఈ ప్రజలు పడుతున్న కష్టాలను తొలగించడానికి అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతామని హరీష్ రావు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీకి మంచి భవిష్యత్తు రావడం ఖాయమని తెలిపారు.





## మహిళలకు ఉచితంగా
# చీరలు పంపిణీ

- ఈనెల 22 నుంచి ప్రారంభం

**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మహిళకు రెండు ఇందిరమ్మ చీరలను కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేయమన్నారు. ఒక్కొక్కటి రూ.800 విలువ గల రెండు నాణ్యమైన చీరలను అందించిన లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సన్నాలు చేస్తుంది.ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సెప్టెంబర్ 22 నుంచి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల చీరల పంపిణీ చేయనున్నారు. ఈ పథకం ద్వారా 6000 మందికి పైగా చేనేత కార్మికులకు ఉపాధి కల్పించి,తెలంగాణ చేనేత రంగాన్ని జీవన ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమయ్యారు. పండుగ పూట ఆడబిడ్డల కండ్లల్లో సంతోషం నింపుతున్న ప్రజాప్రభుత్వం.

# ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు పగడాల కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దేశ ప్రజలకు దీపావళి కానుకగా జీఎస్టీ తగ్గింపు రూపంలో అందించారన్నారు. సెప్టెంబర్ 22న నవరాత్రి మొదటి రోజునుంచే ఈ కొత్త సంస్కరణలు అమల్లోకి వస్తాయన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, రాష్ట్ర ఎస్టీ మోర్చా నాయకుడు నాను నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు నర్మేట స్రినివాస్, ముత్యాల స్రినివాస్, శ్రీరామ్ రెడ్డి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రత్నలక్ష్మి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సాంద్ర మధు జిల్లా కార్యదర్శి కూతురు రాజు, మునగల పద్మ పాల్గొన్నారు.



## నేడు సంపూర్ణ చంద్ర గ్రహణం



2

## రైతుల కోసం రాజయ్య యాత్ర



# సమస్యలను పరిష్కరించాలి

**సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాజు**



**పాలకుర్తి వాణి స్టేషన్ ఘన్‌పూర్ :** మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో 11,12వ వార్డులలో మౌలికమైన సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు డిమాండ్ చేశారు. శనివారం పార్టీ నాయకులతో కలిసి రెండు వార్డులలో సర్వే నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వార్డులు పూర్తిగా అధ్వానంగా మారాయని సరి అయిన డ్రైనేజీ లేక రోడ్లపైనే మురుకునీరు చేరుతుందని దీనివలన ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అన్నారు రోడ్లు సరిగా లేకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వార్డులలో సరైన నల్ల నీళ్లు రావడంలేదని వాపోయారు కొంతమేర వచ్చిన రోజువారి అవసరాలకు నీళ్లు సరిపోవడం లేదని అన్నారు వార్డులలో పాత బావులు ఉండటం వలన చెత్తాచెదారం చేరి దోమలు ప్రజలపై స్వైర విహారం చేస్తున్నాయని అన్నారు. దానివల్ల ప్రజలు డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులకు గురవుతున్నార న్నారు . తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇర్రి అహల్య, పార్టీ మండల కార్యదర్శి మండల రమేష్ జిల్లా కమిటీ సభ్యులు కోడెపాక యాకయ్య మండల కమిటీ సభ్యులు మంద మహేందర్, శాఖ కార్యదర్శి దైద కుమార్, నాయకులు దైద ఎల్లయ్య, దామెర నవీన్, బైరపోగు లక్ష్మి,రజిత, సింగపురం ఉపేంద్ర, దామెర లత పాల్గొన్నారు

## వీధిలైట్లు లేక...
# చీకట్లో ప్రయాణం..!

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి నియోజకవర్గం కేంద్రమైన పాలకుర్తి పోతన జూనియర్ కళాశాల వెలుగు గురుకుల పాఠశాల రహదారిలో వీధిలైట్లు లేక బాటచారులు చీకట్లోనే ప్రయాణం చేస్తున్నారు. వర్షాకాలం సీజన్, రహదారికి ఇరువైపులా ముళ్ళకంప చెట్లు మధ్య అటు నుండి వచ్చే బాటచారులు రాత్రి సమయంలో అరిచేతుల ప్రాణం పెట్టుకొని భయం గుప్పెట్లతో వెళ్తున్నారు. ఈ దారి నుంచే నిత్యం వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, కూలీలు, పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు, ప్రజలు ఈ దారి నుండే ప్రయాణం కొనసాగిస్తారు. వీధిలైట్లు లేకపోవడం వల్ల సెల్ ఫోన్ లైట్ పెట్టుకొని రావడం జరుగుతుంది అని స్థానికులు చెప్పారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోని వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**పాలకుర్తివాణి పాలకుర్తి :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, ఉపాధ్యాయులు రాంమోహన్ రావు, వెంకటేశ్వర్లు, నరసింహస్వామి, లావణ్య కుమారి, నూర్జహాన్ బేగం లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జలగం నాగభూషణం, ధార శంకరయ్య, దాత ధార నాగయ్య లక్ష్మీ పాల్గొన్నారు..



# రైతుల కోసం రాజయ్య
# పాదయాత్ర

**ప్రారంభించినున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి**

పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :రైతుల సంక్షేమం కోసం ఈనెల ఏడవ తేదీన మాజీ ఉప ముఖ్యమంత్రి మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ పాదయాత్రలకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై పాదయాత్రను ప్రారంభం చేయనున్నారు. ఐనవోలు మండలం, వెంకటాపురం నుండి పాదయాత్ర ప్రారంభమై నష్కల్ ఉప్పుగల్ రిజర్వాయర్ వద్ద ముగియనున్నది.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని అన్ని మండాలాల మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, ముఖ్య నాయకులు, సోషల్ మీడియా వారియర్స్ మహిళలు, యువకులు, రైతులు రైతు నాయకులు పాల్గొని పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు.





# పాలకుర్తిలో టీఎల్ఎం మేళా

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి ప్రాథమిక పాఠశాలలో మండలస్థాయి టిఎల్ఎం మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి రవీందర్, మండల విద్యాధికారి నర్సయ్య ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభించారు. వివిధ పాఠశాలల నుండి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అనేక అద్భుతమైన, ఆకర్షణీయమైన, విద్యార్థులకు తరగతి గదిలో ఎంతో ఉపయుక్తమైన బోధనాభ్యసన సామగ్రి తీసుకొవచ్చి ప్రదర్శించారు. వాటిలో బెస్ట్ గా విషయాల వారిగా తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్, పరిసరాల విజ్ఞానం లో నుండి రెండు టిఎంఎల్ లను జిల్లాకు ఎంపిక చేశారు. తెలుగులో దేవగిరి సూర్యప్రకాష్, సుఖేందర్, ఇంగ్లీష్ లో అఫ్రోజ్ టబాస, అష్రఫ్ సుల్తానా, గణితంలో రామానుజం, రాజ్ కుమార్, ఈవీఎస్ లో హేమలత, శ్రీగౌరి, ప్రోత్సహకంగా ఇంగ్లీష్‌లో అనులకుమారి, తెలుగులో లలిత జిల్లా స్థాయిలో పాల్గొననున్నారు. నర్సయ్య మాట్లాడుతూ.. అందరు చాలా మంచి టిఎల్ఎం తీసుకొని వచ్చారన్నారు. వాటిలో సబ్జెక్టు వారీగా రెండింటిని ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపించామన్నారు. శోభారాణి, రమేష్, అంజయ్య, గిరిధర్, అశోక్, శ్రీనివాసు, సరిళగ తదితరులు పాల్గొన్నారు.




# నేడే సంపూర్ణ చంద్రగ్రహణం

**పాలకుర్తి వాణి, వరంగల్ బ్యూరో:** ఆదివారం శతభిషా నక్షత్రం నందు రాహు గ్రస్త సంపూర్ణ చంద్రగ్రహణం రాత్రి 956 గంటలకు ప్రారంభమవుతున్నట్లు వేద పండితులు తెలిపారు. రాత్రి 956 నిమిషములకు స్పర్శ కాల గ్రహణం, రాత్రి 11:40 గంటలకు గ్రహణ మధ్య కాలము, రాత్రి 126 గంటలకు గ్రహణం మోక్ష కాల ము ఉంటుంది. శతభిషం పూర్వాభాద్ర నక్షత్ర జాతకులతో పాటు కుంభం మీనా రాశుల జాతకులు చంద్రగ్రహమును చూడరాదని వేద పండితులు పేర్కొన్నారు. గ్రహాలు ఉపగ్రహాలు సరళరేఖలో ఉండటం వల్ల రోగకస్తులు, గర్భిణీలు జాగ్రత్తగా ఉండాలి. భారతదేశంలోని దేవాలయాలు మూసివేసి 8వ తేదీ ప్రాతకాల్లో సంప్రోక్షణ అనంతరం తెరవబడతాయి.తిరిగి హోలిక పూర్ణిమ చంద్ర గ్రహణం 2026 మార్చి మూడవ తేదీన ఇదే విశ్వావాసు నామ సంవత్సరం, ఉత్తరాయణం పాల్గుణ మాసం, మఖ నక్షత్రం లో జరుగుతుంది.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph :**9866366702**, RNI: TGTEL/25/A2341